# విద్యార్థి వెలుగు

Volume III-Issue X

October 2020

# Revisiting GREAT COMMISSION



## కవర్ స్టోరీ - 4

## గొప్ప ఆజ్ఞను పునఃసమీక్షించు

# బహుమానం

**సంపాదకీయం**



"సిట్ డౌన్! యంగ్ మ్యాన్. దేవుడు అన్యుల్ని రక్షించాలని ఉద్దేశిస్తే నీ, నా సహాయం లేకుండానే రక్షించగలడు. దాని కొరకు నీవేమి ఆవేశపడక్కర్లేదని" మిషనరీ సేవ గురించి భారంతో ఆ యౌవ్వనస్థుడు వివరిస్తుండగా ఓ సీనియర్ పాస్టర్ కోపంతో అరిచాడు. ప్రేషిత ఆజ్ఞను యేసుక్రీస్తు అపొస్తలులకు మాత్రమే ఇచ్చాడని నమ్మే రోజుల్లో ఉన్న కారణంగా తిరస్కారం నొంది, అనేకమంది తనను అర్థం చేసుకోకపోయినా ఆత్మల పట్ల తనకున్న భారాన్ని విడిచిపెట్టలేదు. తాను మిషనరీగా రావాలనుకున్నప్పుడు ఎన్నో నిరాశ, నిస్పృహలు కలిగినా పట్టు విడవక, అతి క్లిష్ట పరిస్థితుల్లో భారతదేశంలో నశించిపోతున్న ఆత్మలను రక్షించాలని తన కుటుంబంతో వచ్చాడు.

ఇంత కష్టపడి వచ్చినా ఏడు సంవత్సరాల వరకు ఒక ఆత్మను కూడా రక్షణలోకి నడిపించిలేని నిస్సహాయస్థితిని బట్టి ఎంతో కుమిలిపోయాడు. ఇటువంటి పరిస్థితుల్లో తన దేశానికి వెళ్లిపోతే ఎవరూ కాదనరు. కానీ ఆయన వెనుతిరగలేదు. ఎంతో ప్రయాసతో సువార్తకు సంబంధించిన సాహిత్యాన్ని, బైబిల్‌ను తర్జుమా చేయడం, ముద్రించటం ప్రారంభించాడు. ఫలితంగా బైబిల్ మన దేశంలోని వివిధ భాషల్లోకి తర్జుమా అయ్యింది. ఏడు సంవత్సరాల కృషి అనంతరం ప్రభువు కొరకు ఒక్క వ్యక్తిని సంపాదించాడు. ఆ తరువాత అనేకులు క్రీస్తుని రక్షకునిగా అంగీకరించారు. అంగీకరించిన వారిని దేవునిలో ఎదిగేలా చూస్తూ, ఇతరులకు సువార్త చెప్పేలా వారిని ప్రోత్సహించాడు. కష్టాల్లో దేవుని కొరకు ఎలా నిలబడాలో, ఎలా ముందుకు సాగాలో తన జీవితం ద్వారా చూపించాడు. ఆయన జీవితం అనేక మంది మిషనరీలుగా మారడానికి దోహదపడింది. పురుషాధిపత్యం కలిగిన భారతదేశంలో ప్రత్యేకంగా మహిళలను చేరుకోవడానికి మహిళా మిషనరీల ఆవశ్యకతను తెలియజేశాడు. ఇలా ప్రభువు ఆయన పరిచర్యను దీవించాడు.

భారతీయుల ద్వారానే భారతదేశాన్ని క్రీస్తు కొరకు సంపాదించాలని సువార్తికులకు, సంఘ కాపరులకు విశ్వవిద్యాలయం స్థాపించడం ఆయన దార్శనికతకు నిదర్శనం. భవిష్యత్ మిషన్స్‌కు మార్గనిర్దేశం చేసేటంత ఆలోచనలు తన తరంలోని వారికంటే ఉన్నతంగా ఉండటంతో పాటు సైద్ధాంతిక పరమైన రచనలను వెలుగులోకి తీసుకురావడంతో "ఫాదర్ ఆఫ్ మిషన్స్" గా పేరొందాడు. తోలుతో ప్రపంచ, దేశ పటాల్ని చేసుకొని వాటికోసం ప్రార్థించాడు. ప్రార్థన ఫలితంగా దేవుడు ఆయన్ను భారతదేశానికి ఒక బహుమానంగా పంపాడనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఆయనే విలియం కేరీ.

విలియం కేరీ గురించి తెలియనివారెవరూ ఉండరు. యు.ఇ.యస్.ఐ ద్వారా భారతదేశ విద్యార్థులను దేవుని కొరకు సంపాదించడానికి ఎన్నో విధాలుగా తర్ఫీదు పొందుతున్న మనం, విలియం కేరీ లాంటి భారం, దర్శనం కలిగి పని చేస్తున్నామా? భారతదేశంలోని వివిధ రాష్ట్రాల కొరకు ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కొరకు ప్రార్థిస్తున్నామా? "నన్ను అడుగుము, జనములను నీకు స్వాస్థ్యముగాను భూమిని దిగంతములవరకు సొత్తుగాను ఇచ్చెదను" అని దేవుడు సెలవిస్తున్నాడు (కీర్తన 2:8). విశ్వవ్యాప్తమైన ఆయన ఆజ్ఞకు లోబడి మనమున్నచోట గానీ, ప్రపంచంలో మరెక్కడైన గానీ విశ్వవ్యాప్తంగా సువార్తనందించి ఇతరులను శిష్యులనుగా తీర్చిదిద్దాలని దేవుడు కోరుకుంటున్నాడు. ఎప్పుడైతే లోతైన దర్శనం, ఉద్దేశం కలిగి విశ్వవ్యాప్తమైన దేవుని ఆజ్ఞకు లోబడుతామో అప్పుడు మరింత వ్యూహాత్మకంగా పని చేస్తాం.

వ్యూహాత్మకంగా పని చేయడమంటే దేవున్ని మినహాయించడం లేదా పరిశుద్ధాత్మని విస్మరించడం కాదు. దేవుని మీద ఆధారపడుతూ శక్తివంచన లేకుండా పనిచేస్తున్నప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు కూడా మన దృక్పథాన్ని పున:సమీక్షించుకోవడానికి సహాయం చేస్తాడు, ప్రతి క్షణం ప్రేషిత ఆజ్ఞ పట్ల దేవుని ఉద్దేశాన్ని, నడిపింపును వెల్లడిచేస్తాడు. దేవుని నడిపింపుతో మన సుఖవలయాల్ని వదలి ప్రీమియర్ విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు చెందిన విద్యార్థుల్ని గెలుచుకోవడానికి ఆయా ప్రాంతాలలో చదువుకోవడానికి, ఉద్యోగం చేయడానికి, వ్యాపారం నిమిత్తం వెళ్ళవచ్చు. విలియం కేరీ వలె మనం నమ్మకంగా పనిచేస్తూ ఉంటే ఆయా ప్రాంతాల వారు దేవుడు మనల్ని ఆ ప్రాంతానికి ఒక బహుమానంగా ఇచ్చాడని చెప్పుకుంటారు. ప్రేషిత ఆజ్ఞను విలియం కేరీ వలె నేరవేర్చడానికి మనం సిద్ధమేనా? అలా నెరవేర్చడానికి దేవుడు మనకు సహాయం చేయును గాక!

– కె. జాన్ భూషణం

**OCTOBER 2020**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

# విషయ సూచిక


| | |
|---|---|
| A Panoramic View | 4 |
| శిష్యులనుగా చేయడం | 7 |
| అలాంటి వాడు నా యంపిసి (MPC) లో పెరిగితే ఎంత బాగుండు | 12 |
| సంభాషణలతో సువార్తను పంచుకుందాం | 18 |
| మహత్తర ఆజ్ఞ | 20 |
| మార్టిన్ లూథర్ | 22 |
| The expectation of the personal return of the Lord Jesus Christ | 25 |
| బోధన్ | 36 |



## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor:
Mr.K.John Bhushanam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.


## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:**35233350086**
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing amount to Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 9491595765

**Note:** This account is only for VV & Literature purchases

Themes for

**Nov'20 : Hangouts** (Student corner of believers)

**Dec'20 : Lamb and Lion**

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**



ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు

## విజ్ఞప్తి

మీ

ఇ.యు, ఇ.జి.యఫ్

స్తుతి మరియు ప్రార్థనాంశాలు

అలాగే

రచనపై ఆసక్తి

కలిగిన వారు తమ

వ్యాసములు, కథలు, కవితలు

ప్రతి నెల 15వ తారీఖు లోపల

editorvv2018@gmail.com కు

పంపించగలరు

– ఎడిటోరియల్ బోర్డ్ –
యు.ఇ.యస్.ఐ – టి.యస్



# A Panoramic View

Many a tourist loves to take risk to enjoy the hot balloon rides passing through amazing clouds to see the panorama of a city below while they being thousands of feet up in the air.It is an amazing experience. As the balloon takes off gently like a car but goes up in the air rather than on the road, they enjoy fantastic sights like mountain peaks, Panoramic view of the city and many more.

**Missions is all** about seeing and understanding the Panoramic view of the Bible big story. It's about God who through his unthinkable wisdom and foreknowledge brought about the plan of salvation for mankind. It's about redeeming the lost creation. It's about the glorious riches which are made available in Christ Jesus and It's about the new creation. In the midst of such glorious story, God's intervention in the lives of ordinary individuals make the story more beautiful and relevant as God's method is man.

**The amazing** story of God's creation is marred and overtaken by the deceptive schemes of the evil one and the disobedience of the first couple and his descendants. The events that followed after the fall like the curse on the couple and the deceiver, murder of Abel, destruction of the entire mankind by the great flood and the confusion and scattering of people at Babel, speaks volumes about the Holy wrath of God. In other words as we stroll towards the first 11 chapters of the Bible, God seems to be a God of cursing.

**But the story** takes a complete twist as God focuses his attention on one single family. Starting from Genesis 12th chapter to 34th chapter of Deuteronomy, the panoramic view is on Abraham and his extended family. The first few verses of the 12th chapter are like opening of the flood gates of blessings. God promised to bless Abraham and all those whom Abraham

blesses. The word ‘to bless’ or ‘bless’ is repeated five times in four verses emphasizing God’s desire and determination to bless the lost and disobedient mankind. Its talks about the biblical theology of God’s mission to all nations. The story is not only about the mission of God but also about the mission of God’s people. We shall examine these concepts separately.

**Firstly we** shall take God’s mission in terms of his amazing covenant. As we pass through the pages of Pentateuch i.e the first five books of the Bible like the



enthusiastic tourist passing through the clouds by hot balloon, we come across four beautiful mountain peaks. Every mountain peak has a story to tell about God’s amazing covenant and mission with Abraham and his extended family.

**The first** mountain peak is introduced in Genesis 15th chapter where God introduces himself as Abraham's shield and a very great reward. Abraham is concerned about the previous battle where he defeated the kings and expecting a retaliation from the defeated people. In this context, God promised Abraham that he will give him a son out of his own body and also that he will give the land where he is staying as his possession. The first mountain peak talks about God’s commitment to bless and he demonstrated his promise as he passed alone through the animals that were cut into two pieces. God affirmed to Abraham that he is actively involving in this mission and will keep the covenant as well.

**The second** mountain peak is close by to the first peak and is introduced in Genesis 17th Chapter.



This peak is a renewal of the early covenant that God made to Abraham but with more blessing added along with an element of covenant living. This covenant is not of the past but demonstrates the unchanging mode of the relationship between the covenant God and the recipient. Personally, Abram becomes Abraham, domestically, he became progenitor of kings and nations, spiritually, God became his personal God and territorially, Abraham and his descendants will possess the promised land.

**The third** mountain peak is seen in the book of Exodus 12th chapter wherein the covenant sacrifice is



emphasized through the story of Passover. God promised to be his people’s protection, propitiation and substitution. Covenant God himself promised them to redeem from their sins and to take them home.During their long journey through the wilderness, God protected them from enemies by fighting for them, he was their pillar of cloud and pillar of fire and provided food and water that are life basic needs.

**The fourth** mountain peak is seen in the exodus 19th chapter where God revealed himself through thick dark cloud on the mount Sinai. He gave his Word, the ten commandments and additional Laws through his servant Moses. Their lifestyle should reflect God’s character and any short comings will be atoned by the sacrifices offered on the altar that were spelled out in the



book of Leviticus. The message, offerings and stipulations are comprehensibly recorded in the books of Leviticus, Numbers and Deuteronomy.

**These four mountain** peaks give us a panorama of the first five books of the Bible, God's plan of blessing the nations through Abraham, his covenant relationship with Abraham's extended family and the expected lifestyle of the covenant people. God wanted to bless all nations through Abraham and his descendants while they exhibit His character, understand God's plan and work hand in hand with God.

**Secondly,** the mission of God's people is a key for reaching the nations as God's method is always MAN. Abraham is a towering example for our mission. Abraham responded to the promise and command of God, the promise to bless all nations and the command to leave his father's household and 'GO' to the place God will show him. Two things can be deducted from this.

**It means leaving and going.** God is commanding Abraham to physically leave and go to the place where he wants him to be. This is in parallel to the last command that Jesus gave to the disciples and to the church, that is to go into the world and make disciples of all nations. This command is taken literally by Abraham but in our context, it can be moving out of the comfort zone to reach the un-reached people or it can also mean moving out of the worldly system with which we are ever struggling and sometimes enslaved to.

**It means believing and obeying.** Abraham believed God and with his wife he set out on a long journey and that too without a destination. Though the promises were partially fulfilled he still believed and obeyed God. God expects us to be people of faith and people who trust God's unwavering word.

**Involving in God's** missions is to be a blessing to the nations. We shall reflect the life of Abraham and hold fast to the covenant keeping God and become a blessing to all nations.

**- Gaddam Sudhir**





వాక్యానుసారం

# శిష్యులనుగా చేయడం

**యేసయ్య తాను ఆరోహణమవ్వడానికి ముందు ఇచ్చిన ప్రేషిత ఆజ్ఞను తను జీవించిన కాలంలో ఆచరించి చూపించి తన శిష్యులైన వారికి దానిని ఇచ్చాడు. అది ఇతరులను శిష్యులనుగా చేయడంలో వారికి ఒక లంగరు లాగా పని చేసింది. అంత మాత్రమే కాకుండా యేసయ్య శిష్యుడిగా పిలవబడుచున్న వారందరికి తమ గురుతర బాధ్యతను తెలియజేస్తుందనడంలో సందేహం లేదు. కాబట్టి ఏయే విషయాలు అందులో ఇమిడి ఉన్నాయో మనం తెలుసుకుందాం.**

## 1. తండ్రి ప్రణాళిక నెరవేరుస్తూ

మిషనరీ అనగా యేసుక్రీస్తు సువార్తతో ఇతర ప్రాంతాలకు పంపబడినవాడని అర్థం. ఎందుకంటే, పంపబడినవారు అక్కడి ప్రజలకు సువార్త చెప్పడం, నమ్మినవారిని క్రీస్తు శిష్యులుగా తర్ఫీదు చేయడం, సంఘాలను నిర్మించడం చేస్తారు. యేసయ్య మొట్టమొదటి మిషనరీ అంటే మనకు కొంత కొత్తగా అనిపించవచ్చు, కాని జరిగిన వాస్తవం అది. యేసయ్యను సువార్తతో భూమి మీదకు పంపాడు పరలోకపు తండ్రి. ఆయన లోకాన్ని ప్రేమించి కుమారుని పంపితే, కుమారుడు పాపుల రక్షణకై తండ్రి ప్రణాళిక నెరవేరుస్తూ తన ప్రాణాన్ని పెట్టాడు (యోహాను 3:16). ఎందుకంటే, యేసయ్య మానవాళి రక్షణ కార్యాన్ని నిర్వర్తించడానికి వచ్చాడు (యోహాను 3 17). కనుక యేసయ్య గ్రామ గ్రామాన తిరుగుతూ సువార్త ప్రకటించుచు, శిష్యులను తయారు చేశాడు. సంఘ స్థాపనకు కావలసినవన్నీ నెరవేర్చాడు. తను ముప్పై మూడున్నర సంవత్సరాలు భూమి మీద శరీరధారిగా నివసించిన కాలంలో ఏనాడు కూడా తండ్రి తనను ఎందుకు పంపాడో, ఆ విషయాన్ని మరచిపోలేదు. పస్కా పండుగకు తల్లిదండ్రులతో కలిసి యెరూషలేము వెళ్ళిన బాలుడైన యేసయ్య అక్కడే నిలిచిపోయాడు. దేవాలయంలో వాక్యం వింటూ, ప్రశ్నలడుగుతూ ఉన్నాడు. ఎందుకయ్యా నిలిచిపోయావు అంటే యేసయ్య అంటాడు, "నేను నా తండ్రి పనుల మీద ఉన్నాను" (లూకా 2:49) అని. ప్రియ సహోదరి/సహోదరుడా, నీవు ఎవరి పనుల మీద ఉన్నావు? చాలావరకూ నీ సొంత పనుల మీదనే ఉన్నావు కదూ!

యేసయ్య మాట్లాడిన మాట (బోధ), నడిచిన నడక చేసిన పని, అద్భుత కార్యాలన్నీ కూడా ఆయన 'మిషన్' పని సంపూర్తి చేయడానికే చేసినట్లుగా సువార్తలలో చూస్తాం. ఆయన సమయం ఆసన్నమైనప్పుడు అంటాడు "తండ్రీ చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణంగా నెరవేర్చి భూమి మీద నిన్ను మహిమ పరిచితిని" (యోహాను 17:4). దేవుడు నీకప్పగించిన పని సంపూర్ణంగా కాకపోయినా, కొంచెమైనా నెరవేర్చి దేవుని మహిమ పరుస్తున్నావా?

## 2. శిష్యులను పిలవడం

సీమోను పేతురు, అంద్రెయ, యోహాను, మత్తయి మొదలగు వారిని యేసయ్య పిలిచాడు. "నా వెంబడి రండి,

నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులనుగా చేతునని" వారితో చెప్పెను (మత్తయి 4:19). అయితే వారు



సమస్తమును విడిచిపెట్టి ఆయనను వెంబడించారు. ఇంకొన్ని సందర్భాల్లో మరికొందరిని కూడా తనను వెంబడించమని పిలిచాడు యేసయ్య (లూకా 9:59-62, 18:22). అయితే కొందరేమో బాధ్యతలు, బంధాలు, బరువులు భుజానికెత్తుకున్నాం కనుక ఇప్పుడు రాలేమన్నారు. మరికొందరు కలిగినవి చేతపట్టుకొని వదిలిపెట్టలేమన్నారు. దీనిని బట్టి వెంబడించడానికి ముందు విడిచి పెట్టాల్సినవి విడిచి పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గ్రహించాలి. ప్రస్తుత కంప్యూటర్ యుగం విశ్వాసుల తీరు ఎలా ఉందంటే విడిచి పెట్టాల్సినవి చేతపట్టుకొని, వెంబడించే వారిలో ప్రథముడను నేనేననుకొని దంబం ప్రదర్శిస్తున్నారు. అలాంటి నకిలీ శిష్యులతో పరిచర్య పక్కదారి పడుతుంది తప్ప పరిచర్య పరిస్థితి మెరుగవ్వదు. నీవు నకిలీ శిష్యుడివా లేక నిజ శిష్యుడివా?

నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులనుగా చేస్తానని చెప్పడంలో యేసయ్య పిలుపుకు ఒక ఉద్దేశం ఉంది. ఈ లోకంలో పాపంలో, శాపంలో నరకానికి కొట్టుకుపోతున్న మనుష్యులను (విద్యార్థులను) వలవేసి పట్టుకుని వారిని దరికి చేర్చే వారిగా అంటే తండ్రి ఇంటికి చేర్చే వారిగా ఉండాలనేది ఆయన ఉద్దేశం. ఈ లోకంలో ఉన్న అన్ని పనులలో గొప్ప పని యేసయ్య చెప్పిన పని. అంతటి ప్రాముఖ్యమైన పనిని ఆయన తన శిష్యులకు అప్పగించాడు. సామాన్యంగా, నమ్మిన వారికే కదా ముఖ్యమైన పనులు అప్పగిస్తారు. నిన్ను ఎందుకు రక్షించాడో, శిష్యుడుగా ఎందుకు పిలిచాడో గుర్తించావా? నీకు ప్రభువు అప్పగించిన పని గొప్పదని గుర్తెరిగావా? యేసయ్య నీ మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేస్తున్నావా? లేక నిలబెట్టుకుంటున్నావా? ఆలోచించు!

### 3. శిష్యులనుగా చేయుట

శిష్యులను పిలిచిన యేసయ్య బోధించాడు, నేర్పించాడు, నడిపించాడు. వారి ఇరుకులో, ఇబ్బందులలో, కష్టంలో, నష్టంలో నేను మీతో ఉన్నానని, వారి ప్రతి సమస్యకు నా ద్వారా సమాధానం పొందుకుంటారని నేర్పించాడు. యేసయ్యతో నడచిన మూడున్నర సంవత్సరాల సమయం శిష్యుల జీవితంలో ఎంతో విలువైనది, ప్రాముఖ్యమైనది. ఎందుకంటే, సృష్టికర్తయైన దేవునితో, లోకరక్షకునితో మాట్లాడారు, కలిసి కూర్చున్నారు, కలిసి నడిచారు, కలిసి నివసించారు. అనేకమైన సంగతులు ఆయన నోటి నుండి విని నేర్చుకున్నారు. అందుకనే యేసయ్య జీవితం శిష్యుల మీద గొప్ప ప్రభావం చూపింది.

యేసయ్య తన శిష్యులతో అంటాడు "ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను" (మత్తయి 16:24). తనను తాను ఉపేక్షించుకోవడం అనేది ఎవరికైనా కష్టమే, ఇబ్బందే. ఐనా శిష్యులకు ఆవిధంగా తర్ఫీదు నిచ్చాడు. తమకు తెలిసిన వృత్తి పనులు చేసుకుంటూ కుటుంబాలతో సాఫీగా బ్రతుకుతున్న వారిని పిలిచిన యేసయ్య, తనను వెంబడించే శిష్యునికి సిలువ కష్టాలు వస్తాయని అయిన ముందుకు వెళ్లాలని తన జీవితం ద్వారా చూపించాడు. సిలువ నెత్తుకొని వెంబడించే శిష్యులనుగా తయారు చేశాడు.

ప్రియ సహోదరి/సహోదరుడా ఈ రోజుల్లో విశ్వాస విద్యార్థికి/విద్యార్థినికి ఏమి బోధిస్తున్నావు? ఏమి నేర్పిస్తున్నావు? తన తరువాత సువార్తని, పరిచర్యని భూదిగంతాల వరకు తీసుకెళ్లడానికి యేసయ్య మూడున్నర సంవత్సరాల తన విలువైన సమయాన్ని శిష్యుల కోసం ఖర్చు చేస్తే, రాబోయే మూడు నాలుగు సంవత్సరాలు మీ ప్రాంతంలో పరిచర్య బలంగా జరగడానికి ఎంత సమయాన్ని నిజ శిష్యులను తయారుచేయడానికి వెచ్చిస్తున్నావు? నీ మెంటీకి ఫోన్ చేసి ఎన్ని రోజులు అయ్యింది? వ్యక్తిగతంగా కలిసి ఎన్ని వారాలయ్యింది? అతనితో/ ఆమెతో కలిసి భోజనం చేసి ఎన్ని నెలలు అయ్యింది? అతను/ఆమె బలమైన శిష్యుడిగా/శిష్యురాలిగా ఎదగడానికి నీవు కొంతైనా ప్రభావం చూపుతున్నావా?

యేసయ్య ద్వారా, పరిచర్య ద్వారా ప్రయోజనాలు (ఆత్మీయంగా, అవసరాల పరంగా) పొందిన నేటి శిష్యులు, అదే పరిచర్య కోసం వెల చెల్లించాల్సి వస్తే వెనకడుగు వేయడం పరిపాటిగా మారిపోయింది. యేసయ్య లాగా వెల చెల్లించే శిష్యులను తయారు చేయడం నేటి పరిచర్యలో చాలా ప్రాముఖ్యం. ఎందుకంటే గట్టిగింజలు కొన్నైనా చాలు, విత్తినప్పుడు మొలకెత్తి రెట్టింపవుతాయి. తాలు గింజలు ఎన్ని ఉన్నా విత్తడానికి పనికిరావు. ఒకవేళ విత్తినా రెట్టింపు చెయ్యలేవు.



## 4. శిష్యులను పంపుట

"ఇదిగో తోడేళ్ల మధ్యకు గొఱ్ఱెలను పంపినట్టు నేను మిమ్మును పంపుచున్నాను గనుక పాములవలె వివేకులును పావురములవలె నిష్కపటులునై యుండుడి" (మత్తయి 10:16). యేసయ్య శిష్యుడిగా లోకములోనికి వెళ్లి పరిచర్య చేస్తున్నప్పుడు వివేకం కలిగి పనిచేయమంటే, ఈ రోజుల్లో సోషల్ మీడియాలో అనవసర వాదనలు ద్వారా దేవునికి మహిమకు బదులు అవమానం తెచ్చేవారికి ఎంత వివేకం ఉన్నట్లు, నిష్కపటంగా ఉండమని వాక్యం చెబుతుంటే కపటంగా ప్రవర్తించటం కళ్లెదుట కనిపిస్తుంది.

"ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి" (మత్తయి 10:8) అని మొదటి శిష్యులకు చెబితే, అది సువార్తైనా, స్వస్థతైనా వారు ఉచితంగానే ఇచ్చారు. నేటి క్రైస్తవ్యంలోని శిష్యులు ధరలు నిర్ణయిస్తున్నారు. "నా నిమిత్తం మిమ్మల్ని దూషిస్తారు, ద్వేషిస్తారు, కోరడాలతో కొడతారు, చివరికి చంపుతారు అయినా భయపడవద్దు" అని చెప్పాడు (మత్తయి 10:22). నా శిష్యుడు వెల చెల్లించడానికి సిద్ధంగా ఉండాలని యేసయ్య చెబుతుంటే ఆ వెల (డబ్బు) ఏదో మాకు మాత్రమే చెల్లించండి, "ఆశీర్వాదాలు పొందండి, అద్భుతాలు పొందండి" అని నాణేనికి ఒకవైపు మాత్రమే చూపిస్తూ నకిలీ శిష్యులను తయారుచేస్తుంది నేటి క్రైస్తవ్యం.

### ఎ) గొప్ప ఆజ్ఞతో

"మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి" అని శిష్యులకు గొప్ప ఆజ్ఞను ఇచ్చాడు యేసయ్య (మార్కు 16:15). కనుక ఒక వ్యక్తికో ఒక గుంపు లేదా సమూహానికో ఏదో విధంగా సువార్త ప్రకటించడం అన్నది శిష్యుని యొక్క ముఖ్య విధి.

"గొప్ప ఆజ్ఞను ఒక ఎంపికగా పరిగణించకూడదు, విధేయత చూపించవలసిన ఆజ్ఞ" అని హడ్సన్ టైలర్ చెప్పాడు. సువార్త ప్రకటించాలా వద్దా అనేది మన ఇష్టా అయిష్టాల మీద ఆధారపడిలేదు. అవి ఎలా ఉన్నా వాటిని పక్కనపెట్టి యేసయ్య ఆజ్ఞను పాటిస్తూ, సువార్తను ప్రకటిస్తూ ముందుకు పోవడమే నిజ శిష్యుని కర్తవ్యం.

"కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి... బాప్తిస్మమిచ్చుచు... నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" అని శిష్యులకు అధికారమిచ్చి పంపించాడు యేసయ్య (మత్తయి 28:19-20). చాలా సంఘాల సువార్త పరిచర్యలో ఒక వ్యక్తి దేవుని నమ్ముకునే వరకు నడిపించి అక్కడే ఉంచేస్తున్నారు. శిష్యుడిగా ఎదగాలని, యేసయ్య పాదాల చెంత నేర్చుకోవాలని, శ్రమలలో బలంగా నిలబడాలని, పరిచర్యను ముందుకు తీసుకెళ్లాలని తర్ఫీదునివ్వడం లేదు. అందును బట్టి చాలామంది విశ్వాసులు అనుచరులుగానే మిగిలిపోతున్నారు తప్పితే, క్రీస్తు కోసం ప్రాణాలు పెట్టే శిష్యులుగా, నాయకులుగా ఎదగడం లేదు.

### బి) పరిశుద్ధాత్మ శక్తితో

"నేను తండ్రిని వేడుకొందును. మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై, ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును" అని యేసయ్య పరిశుద్ధాత్ముని గురించి వాగ్దానం చేసాడు (యోహాను 14:16). "ఆయన మీతో కూడా నివసించును, మీలో ఉండును" అని పరిశుద్ధాత్ముని పరిచయం చేస్తున్నారు (యోహాను 14:17). ఎందుకంటే, ఒక రోజు ఆయనను సిలువ వేస్తారు. అప్పుడు తనను వెంబడించిన శిష్యులందరు ప్రాణ భయంతో, వణుకుతో తనను విడిచి పారిపోతారు. తన పునరుత్థానం తరువాత శిష్యులకు ప్రత్యక్ష పరుచుకున్న కొన్ని దినాలకు ఆరోహణమవుతానని



ఆయనకు తెలుసు. అందుకే పరిశుద్ధాత్ముని పంపుతానని అభయమిస్తున్నాడు. ఆయన వచ్చి మీకు సమస్తాన్ని బోధిస్తాడు, మిమ్ములను సర్వసత్యంలోనికి నడిపిస్తాడు అని చెప్పాడు (యోహాను 16:13). బలహీనులైన మీకు శక్తినిస్తాడని యేసయ్య తన శిష్యులతో చెప్పాడు.

యేసయ్య చెప్పినట్టుగా పెంతుకొస్తు దినాన పరిశుద్ధాత్ముడు భూమీ మీదకు దిగి వచ్చాడు. వారిని ఆయన శక్తితో నింపాడు, ధైర్యపరిచాడు (అపొ.కార్య 2:4;4:31). కనుకనే విశ్వసించిన వారందరూ ఏక హృదయమును, ఏకాత్మయు గలవారై నడుచుకున్నారు. వారి కలిమిలో, లేమిలో ఒకరికి ఒకరు సహాయం చేసుకున్నారు (అపొ.కార్య 4:32). అది మాత్రమే గాక అపొస్తలులు బహు బలంగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చారు. దైవ కృప అందరియందు అధికంగా ఉంది (అపొ.కార్య 4:33). యెరూషలేము వీధుల్లో యేసయ్యను సిలువ వేయడానికి తీసుకెళ్తున్నప్పుడు పిరికివారై పారిపోయిన శిష్యులు పరిశుద్ధాత్మ శక్తితో నింపబడిన తర్వాత అదే యెరూషలేము వీధుల్లో రోమా

ప్రభుత్వం వింటుండగా, యూదా మత పెద్దలు చూస్తుండగా "మీరు యేసును దుష్టుల చేత సిలువ వేయించి చంపితిరి, మరణము ఆయనను బంధించి యుండుట అసాధ్యము. యేసును దేవుడు లేపెను, దీనికి మేమందరము సాక్షులము" అని బల్లగుద్ది ధైర్యంగా బోధించారు (అపొ.కార్య 2:23, 24, 32).

పరిచర్య చేయడానికి పరిశుద్ధాత్మ శక్తి అవసరం. ఎందుకంటే సువార్త పరిచర్య మన సొంత శక్తితో చేసే పని కాదు, ఒకవేళ చేసినా ప్రయోజనం సున్నా. పరిశుద్ధాత్ముడు మనలో ఉండి, మనతో ఉండి తన శక్తితో నింపి జరిగించేదే పరిచర్య. అలాంటి పరిచర్య ఫలభరితంగా ఉంటుంది. మనం నిల్చోని ప్రకటిస్తే చాలు, ప్రజలు ప్రభువువైపు తిరుగుతారు. ఎందుకంటే "పాపమును గూర్చి, నీతిని గూర్చి, తీర్పును గూర్చి లోకమును ఒప్పింపచేసేది పరిశుద్ధాత్ముడే" (యోహాను 16:8). పరిశుద్ధాత్మ శక్తితో పని చేసేవారు ప్రభువుకు శిష్యులనుగా చేస్తారు. పరిశుద్ధాత్మ శక్తి లేనివారు తమకు అనుచరులుగా మార్చుకుంటారు. నీవు ఏ రకం?

### సి) ప్రేషిత పొలంలోకి

"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు, మీరు శక్తి నొందెదరు గనుక యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకు నాకు సాక్షులైయుందురని" వారితో చెప్పాడు యేసయ్య (అపొ.కార్య 1:8). నీ పక్క గృహం, నీవున్న వీధి, నీ ఊరు, నీ జిల్లా, నీ రాష్ట్రం, నీ దేశం, ప్రపంచమంతా మిషన్ ఫీల్డ్ అని అర్థం. అయితే నిన్ను ప్రభువు ఎక్కడ ఉండి ఏమి చేయమంటున్నాడు అనేది ప్రాముఖ్యం. ఈ ఆజ్ఞను మన విద్యార్థి పరిచర్యకు అన్వయిస్తే నీ బెంచ్‌మేట్, నీ క్లాస్‌మేట్, నీ రూమ్మేట్, మీ కాలేజ్‌మేట్, ప్రక్క కాలేజీలు, విశ్వవిద్యాలయాలు, అన్ని ప్రాంగణాలు కూడా సాక్ష్యం లేవనెత్త గలిగిన మిషన్ ఫీల్డ్సే కదా!

దైవజనుడు డిక్ హిల్లీస్ ఇలా అంటాడు "క్రీస్తును కలిగిన ప్రతి హృదయం ఒక మిషనరీ, క్రీస్తు లేని ప్రతి హృదయం ఒక మిషన్ పొలము." నీవు క్రీస్తు సాక్షివని కొందరు విద్యార్థులైనా కనుగొన్నారా? లేదంటే నీవు నిస్సారమైన ఉప్పుగా ఉన్నావేమో గమనించుకో.

యేసయ్య చెప్పిన గొప్ప ఆజ్ఞను శిరసావహిస్తూ, శిష్యులు ఎల్లలు దాటి, దేశాలు దాటి, ఖండాలు దాటి భూదిగంతముల వరకు వెళ్లి సువార్త ప్రకటించి పరిచర్య చేసారు. శిష్యులలో ఒకరైన తోమా మన భారతదేశానికి వచ్చి కేరళ, తమిళనాడు ప్రాంతాల్లో సువార్త ప్రకటించి, శిష్యులను తయారుచేసి, సంఘాలను స్థాపించాడు. ఆ ఆనవాళ్ళు, జ్ఞాపకాలు ఇప్పటికీ సాక్ష్యాలుగా ఉన్నాయి. యేసయ్య చివరి ఆజ్ఞకు వారి జీవితాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తూ బ్రతికారు. ఒక్క యోహాను తప్ప అందరు హతసాక్ష్యులయ్యారు. బల్లెంతో పొడవబడ్డారు, రంపాలతో కోయబడ్డారు, తలక్రిందులుగా సిలువ వేయబడ్డారు, వేడి నూనెలో ముంచబడ్డారు. అయినా ప్రభువు కోసం ప్రాణాలను సంతోషంగా అర్పించారు.

15వ శతాబ్దంలో మార్టిన్ లూథర్, జాన్ కాల్విన్ మరియు ఇంకొందరు నాయకుల ద్వారా సంఘ సంస్కరణ జరిగిన తర్వాత మళ్లీ మిషనరీ ఉద్యమం పుంజుకుంది. విలియం కేరి (భారతదేశంకు), హడ్సన్ టేలర్ (చైనాకు), డేవిడ్ లివింగ్ స్టన్ (ఆఫ్రికాకు) లాంటి అనేక మంది దైవజనులు ప్రభువు సువార్తను చేతపట్టుకొని ప్రపంచ నలుమూలలకు వెళ్లి ప్రకటించారు, పనిచేశారు.

### 5. యేసయ్య చివరి ఆజ్ఞ నీ మొదటి ప్రాధాన్యతేనా?

నీ జీవితంలో నీ చదువు/ఉద్యోగ బాధ్యత, భార్యాబిడ్డల/తల్లిదండ్రుల బాధ్యత, బంధుమిత్రుల, శ్రేయోభిలాషుల సహవాసాలు, ఆర్థిక లావాదేవీలు మొదలైనవన్నీ అయిన తర్వాత సమయం ఉంటేనే, శక్తి ఉంటేనే, ఓపిక ఉంటేనే పరిచర్య లేకపోతే లేదు కదూ! యేసయ్య చివరగా ఇచ్చిన ఆజ్ఞ నీ జీవితంలో చివరిగానే ఉంచావు కదూ! యేసయ్య ప్రధానంగా ఇచ్చిన ఆజ్ఞ నీ జీవితంలో అప్రధానంగానే పెట్టావు కదూ! ఇప్పటికైనా గుర్తించి ఆయన ఆజ్ఞను నేరవేర్చుటకు తిరిగి నిర్ణయించుకుంటావా? సమర్పించుకుంటావా?



యేసయ్య మొదటి శిష్యుల వలే సువార్తను భూదిగంతముల వరకు (అన్ని కాలేజీలకు) తీసుకెళ్తానని, నమ్మిన విద్యార్థులను నిజమైన శిష్యులనుగా తర్ఫీదు చేస్తానని, సంఘాన్ని, సమాజాన్ని (కళాశాల ప్రాంగణాలను) యేసయ్య విలువలతో ప్రభావితం చేసి, సాక్ష్యం లేవనెత్తుతామని తీర్మానం చేద్దామా! దేవుని కృప మనందరికీ తోడుగా ఉండును గాక!

– జి.వెంకటరమణ, మిర్యాలగూడ

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

UESI-TS






# One Day Treasurers Conference

## & Thanksgiving Meet

*Saturday, Nov 14th, 2020*

TIME: 10.00 A.M - 5.00 P.M

**Theme: Empty yet Full** - 2 Kings 4:1-5



**Exhortation**
Mr.Gaddam Sudhir

**Saving,Giving,Spending, Earning**
Mr.D.Kishore

**Roles & Responsibilities**
Mr.Suresh Arja

**State Finances**
Mr.D.Anil Kumar

**Best Practices**
Local Treasurers

**Greetings & Open Forum**
Mr.N.Sunil Kumar, President, UESI-TS

**Final Devotion**
Mr.Y.Diwakar Reddy

All EU & EGF treasurers are invited. Please pray & participate

*For more details Contact*
*Mr.Y.Prasanna*
*7386598974*

*Director - Mr.Kranthi, Nacharam Zone*

*Co-ordinators - Mr.Naga Raj & Mr.Raj Kumar*



**అజ్ఞాత పాత్రలు**

## అలాంటి వాడు

## నా యంపిసి (MPC) లో

# పెరిగితే ఎంత బాగుండు

అంతియొకయలో మార్కును వదిలేసి వెళ్ళినప్పుడు, "కార్యములు అల్పములై యున్న కాలమును తృణీకరించిన వాడెవడు?" అన్న యెహోవా మాటను మార్కు విషయంలో పౌలు పెద్దగా పట్టించుకోలేదేమో (అపొ.కార్య 15:38, జెకర్యా 4:10). పౌలు లాంటి పెద్దన్న పక్కన పెట్టిన ఒక తమ్ముణ్ణి చేరదీయడానికి బర్నబా ఎంతో తెగించాడు. చొరవ తీసుకుని మార్కును వదిలేయకుండా పట్టుకున్నాడు.



అందుకే, పారిపోవడంలో పట్టభద్రుడైన మార్కు పరుగుల ప్రపంచానికి ప్రభువును పరిచయం చేసే వాడుగా మారిపోయాడు. రోమా ప్రజల నాడి పట్టుకున్నాడు. వారికి క్లిక్ అవ్వడానికి క్రీస్తు పుట్టుకతో కాకుండా ఆయన రాయబారియైన యోహాను పరిచయంతో తన రచన ప్రారంభించి (మార్కు 1:2-8), దేవుని కుమారుడైన యేసు క్రీస్తు జీవితం, సిలువ మరణం మరియు పునరుత్థానాలే మీకు సువార్త అని కుండబద్దలు కొట్టి, ఆయన మీ వలె సేవ చేయించుకోవడానికి కాక, కేవలం మీకే సేవ చేయడానికి రావడం ఇంకా గొప్ప శుభవార్త అని తన రచనా సారాంశాన్ని సుస్పష్టం చేశాడు (మార్కు 1:1, 10:45). 31 వచనాలు తప్ప తన సువార్తలోని ప్రతి వచనం మిగతా సువార్తల్లో ప్రస్తావించేంత ఖచ్చితంగా కేవలం 16 అధ్యాయాలు, 678 వచనాలతో ఒక T20 మ్యాచ్ లాగా అతి వేగంగా తన సువార్తను ముగించాడు.

నిస్సందేహంగా, దేవుని గురించిన అభిలాష, హృదయంలో పరవళ్ళు తొక్కుతున్న జీవితానికి నిలువెత్తు నిదర్శనం మార్కు.

మార్పుకు మరో పేరు మార్కు.

- అలెక్సంద్రియ పట్టణంలో మొట్టమొదటి ఆదిమ సంఘాన్ని స్థాపించాడంటే...
- ఏ పౌలైతే తనను కాదని పక్కన పెట్టాడో ఆ పౌలు చేతనే నాకు ప్రయోజకుడు అనిపించుకున్నాడంటే...
- పల్లె భాష అరామిక్‌లోని పేతురు సందేశాన్ని

రోమా పట్టణ వాసులకందించడానికి నాటి అధికారిక భాషలయిన గ్రీకు-లాటిన్ నేర్చుకొన్నాడంటే...

- పేతురు మరణం వరకూ తనతో ఉండి, అతని జీవితంలో చూసిన యేసు క్రీస్తు మహాత్మ్యాన్ని రోమా నూతన విశ్వాసుల కళ్ళకు కట్టినట్టుగా రాసాడంటే...
- తాను పరిచర్య చేసి నిలబెట్టిన అదే అలెక్సంద్రియ పట్టణ వీధుల్లో ఈడ్వబడి చంపబడి హతసాక్షి అవ్వడానికి ఏమాత్రం వెన్ను చూపనివాడుగా తయారయ్యాడంటే...

ఆ జీవితం వర్ణించడం ఎవరి తరం?

అలాంటి వాడు తరానికొక్కడు పుడతాడు అని అంటుంటారు. కానీ, క్రీస్తులో పుట్టిన ప్రతి వ్యక్తి, దైవ కృపలో ఒక మార్కే అన్నది తృణీకరించలేని సత్యం.

పిరికిపందలా తిరిగినవాడు, స్థిరత్వం లేనివాడు, ఉద్రేకంతో తప్పుడు నిర్ణయాలు తీసుకున్నవాడు బర్నబా, పేతురుల చేతుల్లో మలచబడి, కాళ్ళకు చక్రాలు కట్టుకొని క్రీస్తు మాధుర్యాన్ని లోకానికి ప్రకటించే సాధనమయ్యాడు (అపొ.కార్య 12:13).

ఈ చెల్లికి ఏమోచ్చులే.. ఆ తమ్ముడు అంత కరెక్ట్ కాదులే... అన్నట్టుగా ఉండే ఆలోచనలన్నీ సమసిపోయి వారి సమగ్ర ఎదుగుదలకు మన సహవాసాలు ఊతమైతే ఎంత బాగుంటుంది!

మన తరాన్ని శ్రద్ధతో ఇలాంటి మార్కు లాంటి వ్యక్తులనుగా పెంచితే ఎంత బాగుంటుంది!!

అలాంటివాడు నా యంపిసిలో, నా చేతుల మీద పెరిగితే ఇంకెంత బాగుంటుంది!!!

ప్రభువా... కృప చూపించి సహాయం చెయ్యి. ఆమెన్!

**– ఇ.ఎ.పరంజ్యోతి, జడ్చర్ల**

• • • • • • • • • • • • • • • • • • •

## NEWS ALERTS

★ తెలంగాణ ఎంసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా అక్టోబరు 13న జరగాల్సిన వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియను అధికారులు వాయిదా వేశారు. ఇంజినీరింగ్‌లో కొత్త కోర్సులు, కళాశాలల అనుబంధ గుర్తింపు ప్రక్రియ కొలిక్కి రాకపోవడంతో కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ తెలిపారు. రేపటి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు జరగాల్సిన వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియను నాలుగు రోజులకు కుదించి ఈ నెల 18 నుంచి 22వ తేదీల మధ్య చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇంజినీరింగ్ మొదటి విడత సీట్లను ఈ నెల 22వ తేదీన కేటాయించాలని గతంలో నిర్ణయించినప్పటికీ తాజా మార్పుల నేపథ్యంలో ఈ నెల 24న కేటాయించనున్నట్లు వివరించారు. రేపటినుంచి మొదలు కానున్న ధ్రువపత్రాల పరిశీలన మాత్రం యథాతథంగా ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 36 సహాయ కేంద్రాల్లో ధ్రువపత్రాల పరిశీలన జరగనున్నట్లు చెప్పారు.

★ మహీంద్రా గ్రూపునకు చెందిన మహీంద్రా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ నూతన ఎలక్ట్రిక్ త్రీవీలర్ మహీంద్రా ట్రియోను తెలంగాణ మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. రాయితీల అనంతరం 2.7 లక్షల రూపాయల ఎక్స్‌షోరూమ్ ధరతో ఈ వాహనం అందుబాటులో ఉంటుందని సంస్థ పేర్కొంది. మహీంద్రా ట్రియో ఎలక్ట్రిక్ ఆటోనూ పూర్తిగా భారత్‌లో రూపొందించి అభివృద్ధి చేశారు. ఈ వాహనం కేవలం 2.3 సెకన్లలోనే 0 నుంచి 20 కేఎంపీహెచ్ వేగాన్ని అందిపుచ్చుకుంటుంది.

★ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మాస్టర్ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్ఎం) కోర్సులో చేరడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆసుపత్రి పరిపాలన విభాగం అనుసంధాన అధికారి రమేశ్ మార్త తెలిపారు. డిగ్రీ పూర్తిచేసి, 2020, డిసెంబరు 31 నాటికి 20 నుంచి 30 ఏళ్లలోపు వయసున్నవారు అర్హులని పేర్కొన్నారు. అక్టోబరు 10లోగా అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు https://nims.edu.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

★ హెచ్ఏఎల్ (హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్) సైనిక అవసరాల కోసం ఆధునిక, తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ల (ఏఎల్‌హెచ్-అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్- ధ్రువ) తయారీలో 300 మైలురాయిని చేరుకున్నందుకు మంగళవారం బెంగళూరులోని హెచ్ఏఎల్ ప్రధాన కార్యాలయంలో వేడుక చేసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఏఎల్ సీఎండీ ఆర్.మాధవన్ 300వ ఏఎల్‌హెచ్ తయారీ ధ్రువీకరణ పత్రాన్ని హెలికాప్టర్ కాంప్లెక్స్ సీఈఓ జీబీఎస్ భాస్కర్‌కు అందజేశారు.



# అక్టోబర్ 2020

# ప్రార్థనాంశాలు

**నార్త్ తెలంగాణ**
రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్:
కరీంనగర్ – సహో. ఎన్. మోహన్ & సహోదరి. స్నేహ లత
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : ఆదిలాబాద్ – సహో. సి. రఘుపతి

**కరీంనగర్:** బ్రదర్ ప్రకాశ్‌కు దేవుడు అనుగ్రహించిన స్వస్థత, బ్రదర్ అరవింద స్వామికి శ్రమలలో విడుదల, దేవుని కొరకు నిలబడుటను బట్టి స్తుతించండి.

నూతన కమిటీ, ఇయర్ ప్లాన్ కొరకు, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ కెరీర్, రెగ్యులర్ బైబిల్ స్టడీస్, అవుట్ రీచ్ సెంటర్స్, సిస్టర్ కళ్యాణి కుటుంబ ఆరోగ్యం (తల్లి కాలి నొప్పి, తండ్రి కిడ్నీలో స్టోన్స్), కిడ్నీలో స్టోన్స్‌తో ఉన్న సిస్టర్ శోభ స్వస్థత నిమిత్తం ప్రార్థించండి.

**సిరిసిల్ల:** నూతన ఇయు కమిటీ, నూతనంగా చేర్చబడిన గ్రాడ్యుయేట్ బ్రదర్ వినోద్ కొరకు, క్రమంగా జరుగుచున్న బిబియస్‌లు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్ చురుకుగా పాల్గొనుచున్నందుకై స్తుతించండి.

పూర్తికాల పరిచర్యకు సిద్ధపడుచున్న బ్రదర్ సుధీర్ కొరకు, పాస్టర్ తుకారాం సంఘ అభివృద్ధి మరియు థైరాయిడ్ నుండి అతని భార్యకు స్వస్థత, కుమారుడు జాన్ మార్క్ స్టడీస్, బ్రదర్ వినోద్ జాబ్, సిస్టర్ లలిత ఆరోగ్యం, సిస్టర్ ప్రియాంక వివాహం, కోవిడ్ నుండి బ్రదర్ సాయి కుమార్ స్వస్థత, బ్రదర్ సతీష్ తల్లిగారి ఆరోగ్యం, బ్రదర్ రాజశేఖర్ బిటెక్ సీట్, బ్రదర్ పీటర్, అతని తల్లిగారి ఆరోగ్యం, బ్రదర్ బంటీ ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ సాయి పాల్, బ్రదర్ దీపక్, బ్రదర్ సాయి కుమార్‌ల స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి.

**జగిత్యాల:** క్యాంపస్‌లో ఉన్న క్రిస్టియన్ ఫ్యాకల్టీని బట్టి స్తుతించండి.

దర్శనం కలిగి పరిచర్యలో విద్యార్థులు చురుకుగా పాల్గొనునట్లు, విశ్వాస విద్యార్థుల స్టడీస్ మరియు ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి.

**మెట్‌పల్లి & ఇబ్రహీంపట్నం:** తిరిగి ప్రారంభించబడిన ఇజియఫ్, బిబియస్, యంపిసిలు, బ్రదర్ నవీన్ కుటుంబానికి దేవుడు అనుగ్రహించిన కుమార్తెను బట్టి స్తుతించండి.

ఫలభరితంగా జరుగుచున్న ఇజియఫ్, బిబియస్, యంపిసిలు, బ్రదర్ పవన్‌కు జరిగిన సర్జరీ, సిస్టర్ సాహస తండ్రి గారికి లంగ్స్‌లో నీరు చేరడంతో సమస్య ఏర్పడినదాన్ని బట్టి, నిరుద్యోగ, అవివాహిత గ్రాడ్యుయేట్స్ కొరకై ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహారాజ్
మెదక్ – సహో. పి. నరేందర్
స్టాఫ్:
ఆర్మూర్–సహో.కె.రవికుమార్ & సహోదరి.అరుణ కుమారి
సంగారెడ్డి – సహో.సి.హెచ్.ప్రభాకర్ & సహోదరి.సుష్మ
స్టాఫ్ కో–ఆర్డినేటర్: సిద్ధిపేట–సహో.సి.సిహెచ్.నాగరాజ్

**మెదక్:** కోవిడ్ నుండి కోలుకున్న బ్రదర్ నాగరాజును బట్టి స్తుతించండి.

జరగనున్న ఇవాంజలికల్ క్యాంప్, కొత్త స్టూడెంట్స్ కాంటాక్ట్స్, రెగ్యులర్ యంపిసిలు, బ్రదర్ వెంకటరత్నం ఆరోగ్యం, బ్రదర్ సైదా కొత్త జాబ్, బ్యాంక్ టెస్ట్‌లకు సిద్ధపడుచున్న సిస్టర్ అనూష, బ్రదర్ ఆనంద్ దంపతులకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు, బ్రదర్ నాగరాజు వివాహం, సిస్టర్ నిర్మల వివాహం కొరకై ప్రార్థించండి.

**సంగారెడ్డి:** మూడు నెలల నుండి క్రమంగా జరుగుచున్న మార్నింగ్ ప్రేయర్స్, శ్రీమతి షెరీన్ కోవిడ్ నుండి స్వస్థత, ప్రతిదినం మధ్యాహ్నం క్రమంగా జరుగుచున్న లేడి గ్రాడ్యుయేట్స్ ప్రార్థనలు, సిస్టర్ మధులత వివాహం బట్టి స్తుతించండి.

స్టాఫ్ కుటుంబం, సిస్టర్ వర్ధిని ఆరోగ్యం, కోవిడ్ పాజిటివ్ వచ్చిన బ్రదర్ రాజకుమార్ మరియు అతని సోదరుని కొరకు, బ్రదర్ సునీల్ హౌస్ లోన్, సిస్టర్ లావణ్య కుటుంబ రక్షణ, ఎస్టీ, బీసీ హాస్టల్స్ రీచ్ అగునట్లు, అవుట్ రీచ్ సెంటర్స్, సిస్టర్ సుహృజ పిహెచ్‌డి ప్రాజెక్ట్ మరియు తల్లిగారి ఆరోగ్యం, కుటుంబ ఆత్మీయ ఎదుగుదల, ఐఐటిహెచ్‌లో బైబిల్ స్టడీస్ చొరవకై ప్రార్థించండి.

**సిద్ధిపేట:** గవర్నమెంట్ మెడికల్ కాలేజీ గర్ల్స్‌కి జరిగిన ఇ–క్యాంప్, అంగీకరించిన విద్యార్థినిల కొరకు, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, ఎర్లీ మార్నింగ్ ప్రేయర్స్ బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, గ్రాడ్యుయేట్స్ అందరూ పరిచర్యకు అందుబాటులో ఉండునట్లు, బ్రదర్ నాగరాజు కీళ్ల ఆరోగ్యం కొరకు, ఇ–క్యాంప్ విద్యార్థుల ఫాలో అప్, స్టూడెంట్స్ దేవునితో సహవాసం కలిగి ఉండునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు ఉద్యోగం నిమిత్తం ప్రార్థించండి.

**జెఎన్‌టియు, మంథని:** నూతన కమిటీ, ఇయర్ ప్లాన్, నూతనంగా చేర్చబడిన సింగిల్ గ్రాడ్యుయేట్ బ్రదర్ నగేష్ బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ స్టడీస్, పరిచర్యను బాలెన్స్ చేయునట్లు, గర్ల్స్ మినిస్ట్రీ , గ్రాడ్యుయేట్ కుటుంబాల కొరకు, సిస్టర్ శోభ సోదరి మౌనిక కిడ్నీలో స్టోన్స్ మరియు ఆర్థిక సమస్యల నిమిత్తం ప్రార్థించండి.

**జహీరాబాద్:** సిస్టర్ సుకన్య సుఖప్రసవం, జరిగిన గాస్పల్ ఈవినింగ్‌లో రెస్పాండ్ అయిన నలుగురు స్టూడెంట్స్, క్రమంగా కాంట్రిబ్యూట్ చేయుటను బట్టి స్తుతించండి.

సిస్టర్ రోజా సుఖప్రసవం, బ్రదర్ రమేష్ వైఫ్ ఆరోగ్యం, బ్రదర్ సునీల్ ఇంటి నిర్మాణం నిమిత్తం ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్ – సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:ఖమ్మం – సహో.దయాకర్
వరంగల్ – సహో.యం.అనీల్
స్టాఫ్: సహో.రాజేష్ దాసరి & సహోదరి.జ్యోతి
స్టాఫ్ అండర్ ప్రొబేషన్:సహో.ఎల్.శ్రీధర్

**భద్రాచలం:** ప్రస్తుత పరిస్థితుల్లో స్టూడెంట్స్ అందరూ ఆన్‌లైన్ బైబిల్ స్టడీకి హాజరవుతున్నందుకై స్తుతించండి.

గురుకుల డిగ్రీ కాలేజీలో జరుగుచున్న పరిచర్య, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్, సెకెండ్ ఇయర్ స్టూడెంట్స్ దేవుని కొరకై నిలబడునట్లు, కోవిడ్ పాజిటివ్ వచ్చిన జ్యోతి ప్రకాష్ ఆరోగ్యం, గ్రాడ్యుయేట్స్ జాబ్స్ మరియు పరిచర్యను బాలెన్స్ చేయునట్లు ప్రార్థించండి.

**వరంగల్:** బ్రదర్ శాంతి కుమార్ సిస్టర్ ఝాన్సిలకు దేవుడు అనుగ్రహించిన కుమార్తెలు (ట్విన్స్), కోవిడ్ నుండి స్వస్థపడిన బ్రదర్ అమరదేవ్ ప్రసాద్, సిస్టర్ నాగమణిల కొరకై స్తుతించండి.

ఇయర్ ప్లాన్ అమలు, స్టాఫ్ కుటుంబం (ఆరోగ్యం, ఆర్థిక అవసరతలు), పరాలసిస్ నుండి బ్రదర్ అనిల్ తండ్రిగారికి స్వస్థత, స్టూడెంట్స్ స్టడీస్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహం, సీనియర్ స్టూడెంట్స్ కెరీర్ నిమిత్తం ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
నల్గొండ – సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్:
నల్గొండ – సహో. యన్.శ్రీనివాస్ & సహోదరి. ఉషా
స్టాఫ్ కో–ఆర్డినేటర్: సూర్యపేట – సహో. సుధాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:–సహో. జి. దేవేందర్, గద్వాల్

**జడ్చర్ల:** ఆన్‌లైన్‌లో జరుగుచున్న ఇబియస్ సెల్స్‌ను బట్టి స్తుతించండి.

బాయ్స్ మరియు గర్ల్స్‌కు జరుగుచున్న ఇబియస్‌లు కొనసాగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్, స్టూడెంట్స్ ఎగ్జామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**షాద్‌నగర్:** సిస్టర్ జ్యోతి కృష్ణ ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

ఇజియఫ్ ప్రేయర్ సెల్, ఇబియస్ క్రమంగా జరుగులాగున ప్రార్థించండి.

**ఐయిజ, జోగులాంబ గద్వాల్:** బ్రదర్ జి. అనీల్ కుమార్ ఆత్మీయ ఎదుగుదల కొరకు, లోక ఆశలు మరియు శోధనలు జయించునట్లు ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** క్రమంగా జరుగుచున్న ఇబియస్, బిబియస్‌లను బట్టి స్తుతించండి.

కోవిడ్ పాజిటివ్ వచ్చిన బ్రదర్ కె.రాజు, అతని తల్లిగారి స్వస్థత కొరకు, యంపిసి మరియు ఇయర్ ప్లాన్ ఇంప్లిమెంటేషన్ కొరకై ప్రార్థించండి.

**అచ్చంపేట:** నూతన కమిటీ, బ్రదర్ విజయ్ చిల్డ్రన్‌కు డిపియస్, హైదరాబాద్ లో అడ్మిషన్ బట్టి స్తుతించండి.

ఇబియస్ ప్రారంభించబడునట్లు, ఇయర్ ప్లాన్ అమలు చేయునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**కోదాడ:** సిస్టర్ రాధ, చిట్టిబాబు దంపతులకు దేవుడు అనుగ్రహించిన పాప కొరకు, జరిగిన మూడు కంబైన్డ్ గాదెరింగ్స్, గర్ల్స్ ఎన్‌హాన్స్‌మెంట్ ప్రోగ్రామ్ బట్టి స్తుతించండి.

అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, స్టూడెంట్స్ స్టడీస్, సిస్టర్ హేమలత సుఖప్రసవం, బ్యాక్ పెయిన్‌తో బాధ పడుచున్న సిస్టర్ వల్లి పద్మ, బ్రదర్ నాంచారయ్య, కాంపటేటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అవుచున్న వారి కొరకు, లంగ్స్ సమస్యతో బాధ పడుచున్న సిస్టర్ యశోద తండ్రిగారి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**చండూర్:** దేవుడు అందరికి ఇచ్చిన ఆరోగ్యం కొరకు, క్రమంగా జరుగుచున్న ఇజియఫ్ బట్టి స్తుతించండి.

బాయ్స్, గర్ల్స్ బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, చర్చి నిర్మాణ పనులు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహాలు, జాబ్స్, బ్రదర్ హరికృష్ణ, బ్రదర్ చంద్రబాబు, బ్రదర్ మల్లేష్‌ల ఆత్మీయ ఎదుగుదల, సిస్టర్ నయోమి సోదరుని రక్షణ కొరకు, బ్రదర్ కొండలు కుటుంబ సమస్యలు తొలగిపోయేటట్లు ప్రార్థించండి.

## సెంట్రల్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్:
హైదరాబాద్– సహో. కె. గాబ్రియేల్ & సహోదరి. నీతూ మస్సీ
రంగారెడ్డి–సహో. ఎ. అప్పారావ్ & సహోదరి. సుజానా వెస్లన్
కూకట్‌పల్లి – సహో. జి. సందీప్ & సహోదరి. సుమ సింధూరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్

**సనత్‌నగర్:** కోవిడ్ నుండి స్వస్థత పొందిన మధు, సురేష్‌లను బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, ఇయన్ ప్లాన్ ఇంప్లిమెంటేషన్ కొరకై ప్రార్థించండి.

**బిహెచ్ఇయల్:** కోవిడ్ నుండి స్వస్థత పొందిన బ్రదర్ రమేష్, సిస్టర్ వసంత, బ్రదర్ ఈశ్వర్, సిస్టర్ అనూష తల్లి, బ్రదర్ అనిల్ సోదరి, బ్రదర్ మణికంఠ కుటుంబం, బ్రదర్ రామేశ్వర్, బ్రదర్ పాల్ జాషువ, సిస్టర్ నిస్సిల కొరకు, జరిగిన కోవిడ్ సురక్ష ప్రి ఇవాంజలిస్టిక్ ప్రోగ్రామ్, కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ బట్టి స్తుతించండి.

**కూకట్‌పల్లి:** క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, కాంట్రిబ్యూషన్స్ బట్టి స్తుతించండి.

ఈ విద్యా సంవత్సరంలో పరిచర్య, ఇయు, ఇజియఫ్ కమిటీలు, 18న జరగనున్న కంబైన్డ్ గాదెరింగ్, సెప్టెంబరలో ఎగ్జామ్స్ రాస్తున్న స్టూడెంట్స్, జరుగుచున్న బైబిల్ స్టడీస్, సరైన మెంటరింగ్,

నిరుద్యోగ, అవివాహిత గ్రాడ్యుయేట్స్ కొరకై ప్రార్థించండి.

**హైటెక్ సిటీ:** దేవుని కాపుదల కృపను బట్టి ఆన్‌లైన్‌లో క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ కొరకై స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్ అందరూ చురుకుగా పరిచర్యలో పాల్గొనునట్లు, నిఫ్ట్, శ్రీ వెంకటేశ్వర, అంబేద్కర్ కాలేజీలు మరియు ఉర్దూ యూనివర్సిటీ, ఇంటర్మీడియట్ కాలేజీలను రీచ్ అగునట్లు, ఇజియఫ్ మంత్లీ కాంట్రిబ్యూషన్స్, సిస్టర్ రమ్య సుఖప్రసవం, బ్రదర్ శామ్‌సన్, బ్రదర్ సాల్మన్ మరియు బ్రదర్ శ్రీకాంత్‌లకు జాబ్ నిమిత్తం ప్రార్థించండి.

**హెచ్‌సియు:** కొత్త స్టూడెంట్స్, రీసెర్చ్ స్కాలర్స్ కొరకు, క్రమంగా యంపిసి సెల్స్, బైబిల్ స్టడీస్ జరుగునట్లు, న్యూస్ లెటర్ ఇనిషియేటివ్ కొరకు, గ్రాడ్యుయేట్స్ మెంటరింగ్ చేయడంలో చురుకుగా ఉండునట్లు, ఆన్‌లైన్‌లో స్పెషల్ ప్రోగ్రామ్స్‌ను స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ నిమిత్తం స్టార్ట్ చేయబడునట్లు ప్రార్థించండి.

**కొంపల్లి:** జరిగిన గాస్పల్ ఈవెనింగ్, ఫాలో అప్, రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్, బ్రదర్ ఇమ్మానియేల్‌కు కోవిడ్ నెగిటివ్ వచ్చినందుకు, బ్రదర్ ఎల్లస్వామి హెల్త్ కొరకు, సిస్టర్ హన్న జీ మెయిన్స్ క్వాలిఫై అయినందుకై స్తుతించండి.

మైక్రో ప్రేయర్ సెల్స్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, స్టూడెంట్స్ ఆన్‌లైన్ క్లాసెస్, మేడ్చెల్ కంబైన్డ్ ఇబియస్ కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్:** ఆన్‌లైన్‌లో జరుగుతున్న డాక్ట్రిన్స్ బట్టి దేవుని స్తుతించండి.

యంపిసిలు క్రమంగా జరుగునట్లు, ఇటీవల సర్జరీ జరిగిన సిస్టర్ పల్లవి కుమారుడి స్వస్థత నిమిత్తం ప్రార్థించండి.

**ఓయు జోన్:** ఇయు మరియు ఇజియఫ్ సభ్యులందరికీ దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

సెప్టెంబర్ 25న సిస్టర్ ప్రవల్లిక వివాహం, శామ్యూల్ మరియు మిత్ర ఎంసెట్, జీ రిజల్ట్స్, ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, బ్రదర్ సునీల్ కుమార్ ఆరోగ్యం, లంగ్ కాన్సర్‌తో బాధ పడుచున్న సిస్టర్ అరుణ భారతి తండ్రిగారి ఆరోగ్యం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, అక్టోబర్ 4న జరిగే సివిల్స్ ఎగ్జామ్‌కు సిద్ధపడుచున్న వారి కొరకు, బైబిల్ స్టడీస్‌కు స్టూడెంట్స్ అందుబాటులో ఉండునట్లు, 1:3 సెల్స్ సమర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**విద్యానగర్:** క్రమంగా జరుగుచున్న ఇయు, ఇజియఫ్, నూతన కమిటీలు, ఇ.ఎస్.ఐ.సి లో బ్రదర్ భీమేష్ జాబ్ ఎక్స్‌టెన్షన్ బట్టి స్తుతించండి.

కోవిడ్ రాగలిగిన ప్రాంతాలలో పనిచేస్తున్న వారి కొరకు, సిస్టర్ సిప్పోరా సుఖప్రసవం, చెన్నైకి బదిలీ అయిన బ్రదర్ జోషి ప్రకాష్ క్షేమకర ప్రయాణం నిమిత్తం ప్రార్థించండి.

**జీడిమెట్ల:** నూతన కమిటీ, జరిగిన ఇనాగరల్ ప్రోగ్రామ్, ఇయర్ ప్లాన్ బట్టి స్తుతించండి.

అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, ఆర్థిక అవసరతలు, అందరి కాపుదల నిమిత్తం ప్రార్థించండి.

**హయత్‌నగర్:** జరిగిన ఇయు ఫార్మేషన్ డే బట్టి స్తుతించండి.

బ్రదర్ రంగారావ్ కుటుంబం, సిస్టర్ సంధ్య సుఖప్రసవం, బ్రదర్ డేవిడ్ ఆర్థిక అవసరతల కొరకు, బ్రదర్ కోటేశ్వరరావ్ జాబ్, ఎస్సీ హాస్టల్ స్టూడెంట్ విక్టోరియా ఆరోగ్యం, సిస్టర్ రత్న, బ్రదర్ రాములు వివాహం నిమిత్తం ప్రార్థించండి.

........................

Pray as though everything depended on God. Work as though everything depended on you - St. Augustine



# సంభాషణలతో సువార్తను పంచుకుందాం

సువార్తను క్యాంప్స్, రిట్రీట్స్ మొదలగు వాటి ద్వారా ప్రకటించే అవకాశాలు తగ్గిపోతున్న తరుణంలో రోజువారి సంభాషణల ద్వారా మన స్నేహితులకు, కుటుంబీకులకు సువార్తను పంచుకోవలసిన బాధ్యతని మనం గుర్తించాలి. రక్షించబడిన ప్రతి వ్యక్తికి ఈ పనిని ప్రారంభించడానికి అవసరమైన అవకాశం, నైపుణ్యం, ఆధిక్యత, పిలుపు పరిశుద్ధాత్మ దేవుని ద్వారా ఇవ్వబడింది. పని చేయడానికి అవసరమైన పద్ధతులు, నైపుణ్యాలు, ఆ పనిలో కొనసాగే కొలది అభివృద్ధి చెందుతాయి. పుట్టిన చంటిబిడ్డకు ప్రాకడం, నడవడం, పరుగెత్తడం ఎలా సహజంగా, క్రమంగా వస్తాయో, సువార్తను పంచుకోవడం ఆరంభిస్తే, దానిలో పరుగెత్తే స్థితికి ఎదగొచ్చు. మనం సువార్తను సంభాషణల ద్వారా పంచుకోవడం తప్పకుండా ప్రారంభించాలి. ఈ పని చేయటానికి అవసరమైన మొదటి సూత్రం, పనిని ప్రారంభించడమే!! ఈ పని చేసేటప్పుడు గుర్తు పెట్టుకోవాల్సిన కొన్ని విషయాలు చూద్దాం.

**1) సువార్తీకరణ ఒక ఈవెంట్ కాదు. అది ఒక ప్రక్రియగా గమనించాలి**

ఒక వ్యక్తి రక్షణ పొందడానికి, దేవుడు ఆ వ్యక్తి నేపథ్యంలో ఎంతో పని జరిగిస్తారు. నా వ్యక్తిగత అనుభవంలో నేను మొదటిసారి దేవుని గురించి "యేసుక్రీస్తు పరిశుద్ధుడు, నిజమైన దేవుడు" అనే మాటలు నా క్లాస్‌మేట్ మాట్లాడుతూ ఉంటే విన్నాను. ఆ మాటలు విన్న ఏడు సంవత్సరాల తరువాత, నేను రక్షణ పొందాను. ఈ ఏడు సంవత్సరాలు దేవుడు నాలో తన పనిని జరిగించారు. అయితే తప్పకుండా నా రక్షణ విషయంలో ఆ మాటల పాత్ర ఉంది. కాబట్టి దేవుని గురించిన చిన్న చిన్న మాటలు 'దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు', 'యేసుక్రీస్తు దయగలవాడు' లాంటివి మనం అర్థవంతంగా సందర్భానుసారంగా పంచుకోవాలి.

**2) సువార్త పంచుకోవటానికి ముందుగా వారిని వినగలుగునట్లుగా, గ్రహించునట్లుగా సిద్ధపరచాలి. ఈ పని సువార్తీకరణలో ఒక భాగమే!**

పౌలు తన పరిచర్య గురించి ''వేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి ..." 2 కొరింథీ 10:5 లో చెప్పాడు. మన స్నేహితులలో ఎక్కువ మంది సువార్త వినడానికి ఇష్టపడని వారిగా, క్రీస్తు పట్ల, క్రైస్తవ్యం పట్ల విరుద్ధమైన, శత్రు వైఖరి కలిగి ఉంటున్నారనేది వాస్తవం. దీనికి ఒక కారణం మన ప్రవర్తనలో, మాటల్లో యేసుక్రీస్తు ప్రభువుని సరిగ్గా కనుబరచకపోవడం. ఉదా: దేవుళ్ళు అని పిలువబడే వారిని/విశ్వాసాలను విమర్శించడం, మన నైతిక ప్రవర్తన అవమానకరంగా ఉండడం. మరొక కారణం, దేవునికి విరుద్ధమైన ఈ లోకం, అవిశ్వాసులకు గుడ్డితనం కలిగించి, సత్యం పట్ల

శత్రుత్వ వైఖరిని తర్ఫీదు చేస్తుంది. సిలువ గురించి, క్రీస్తు ప్రేమ గురించి వినడానికే ఇష్టపడని నేపథ్యంలో,



ఆ స్థితిని మార్చడానికి మనమే చొరవ చూపాలి. గుడ్డుకు బదులు తేలు తినడానికి మంచిదని నమ్మి గుడ్డుని అసహ్యించుకొని, తేలుని ప్రేమించే వ్యక్తికి, తేలు హాని అని, గుడ్డు మంచిదని తెలియజేయాలి. ఈ రెండు సమాంతరంగా జరగాలి.

### 3) విశ్వాసం, దేవుని శక్తితో ప్రతి ఆటంకాన్ని అధిగమించగలం

దేవుని గొప్ప శక్తితో పై విషయాల్ని మనం అనుదిన సంభాషణలతో జయించవచ్చు. మన సంభాషణలు చాలా సహజంగా ఈ క్రింది విషయాలు జరిగే విధంగా ఉండాలి. ప్రేమతో మాటలు కలపడం, సమయం గడపడం, జాగ్రత్తగా వినడం, ప్రేమతో, గౌరవంతో వారి దైవ విశ్వాసాల గురించి మనం తెలుసుకోవడానికి ప్రశ్నించడం, సువార్త పట్ల అనగా క్రీస్తు, క్రైస్తవ్యం పట్ల వారి వైఖరి, విశ్వాసం



తెలుసుకొనే ప్రయత్నం చేయడం, వారికున్న తప్పుడు అవగాహనలను వారే తప్పు అని తెలుసుకొనే విధంగా మన మాటలు, ప్రవర్తన, ప్రార్థన ఉండాలి. ఈ క్రమంలో పరిశుద్ధాత్ముని కార్యం ద్వారా వారు సత్యాన్ని హృదయపూర్వకంగా అంగీకరించవచ్చు. ఇది ఒక దినంలో జరిగే పని కాదు. మనం ఇన్‌స్టెంట్ కాఫీ కల్చర్ నుంచి బయటికి వచ్చి 'అలయక మేలు చేసితిమే కానీ, తగిన కాలంలో పంట కోస్తాం' అనే విశ్వాస సంస్కృతిని అభ్యాసం చేయాలి. ఒక విశ్వాసి దిన దినంబు యేసులో ఎదిగినట్లు, దేవుని చిత్తమైతే, ఒక అవిశ్వాసి కూడా దిన దినం యేసుని అంగీకరించే స్థితికి రావడానికి ఓపికతో వారికి మనం దేవుని గురించి ఎంతో కొంత చెప్పాలన్న భారం, దర్శనం మనకుండాలి. ప్రతి వ్యక్తి విభిన్నమైన వాడు గనుక ఆ వ్యక్తితో మనం సంభాషించడం ప్రారంభించిన దగ్గర్నుంచి ఆ వ్యక్తి అవసరాలు, సమస్యలు, సువార్తని అంగీకరించడానికి ఆటంకాలు మనకు క్రమంగా అర్థమవుతాయి. పౌలు చెప్పిన సూత్రాన్ని "యూదునికి యూదుని వలె, అన్యునికి అన్యుని వలె" ఇక్కడ పాటించాలి. పరిశుద్ధాత్మ దేవుడు ఈ పని అంతటిలో మనకు తోడుగా ఉంటారు. ఈ పని చేస్తుండగా, మనం కూడా విశ్వాసంతో, దేవుని జ్ఞానంతో సువార్తను పంచుకొనే జ్ఞానంలో మన లోపాలు తెలుసుకుని వాటిని సవరించుకోవాలి.

### 4) ఆఖరిగా, పద్ధతులు, విషయ పరిజ్ఞానంలో ప్రావీణ్యత ముఖ్యమే కానీ, వాటి కన్నా సంభాషణలు ప్రారంభించడం, కొనసాగించడం అతి ప్రాముఖ్యం.

'నేను ఈ పనికి సరిపోతానా? నా జ్ఞానం సరిపోతుందా?' అనే అనుమానం, భయం వాక్యానుసారం కావు. మనం దేవుని జత పనివారం. మనం మంటి ఘటాలమే కానీ, లోపల దేవుని ఐశ్వర్యం ఉంది!!! తప్పకుండా దేవుడు మనలను సన్నద్ధులుగా చేస్తూనే ఉంటారు. ఈ సమయంలో దేవునికి కావలిసింది వినేవారు, మాట్లాడే వారు. తన నిమిత్తం, తన తరపున, తన గురించి విశ్వాసంతో మాట్లాడేవారు దేవునికి కావాలి. నువ్వు నేను ఆలాగున మన స్నేహితులతో, బంధువులతో మాట్లాడుతూ ఉందాం!

**– యన్.సిహెచ్.వి.కృష్ణమాచార్యులు,**
